

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 31, మార్చి 2024 పేజీలు - 8

# కార్యకర్తల బలం వల్లనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్





**- దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా భారీ మెజార్టీతో నల్లగొండ పార్లమెంట్‌ను గెలిపించాలి**

**- ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ దీపదాస్ మున్షి**





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని పార్టీ పరిష్టతకు వారే కారణమని ఏఐసిసి తెలంగాణ రాష్ట్రం ఇంఛార్జ్ దీప దాస్ మున్షి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లిలో జరిగిన నల్లగొండ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో అధికారంలో లేప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలమేనని అన్నారు. పార్టీ పటిష్టత కార్తకర్తలపైన ఆధారపడి ఉంటుందని తెలంగాణలో ఏవిధంగా అయితే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారో అదేవిధంగా రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అంతకుముందు మట్టపల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర మంత్రులతో కలిసి వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రులు జానారెడ్డి, దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ తనిఖీలు

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

నల్గొండ జిల్లా బ్యూరో



పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి జిల్లా వ్యాప్తంగా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ నగదు, మద్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా 24/7 పకడ్బందిగా విధులు నిర్వర్తిస్తూ నిఘా పెడుతున్నామని తెలిపారు. తనిఖీల సమయంలో ఎలాంటి అవకతవకలలకు తావు లేకుండా వీడియో చిత్రీకరణ ద్వారా నగదు, మద్యం సీజ్ చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 7 కోట్ల 19 లక్షల 79 వేల 971 రూపాయల విలువగల నగదు, మద్యం, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందిదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే సివిజిల్ యాప్ లేదా 1950 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలిపారు.

## కొండపైన తాత్కాలిక షెడ్డుకు విరాళం

**వి.భూపాల్ రెడ్డి**



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి 11 లక్షల రూపాయల విరాళం అందజేసిన శాసనమండలి ప్రోట్యం చైర్మన్ వి.భూపాల్ రెడ్డి. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు ఉపయోగించే కొండపైన తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి రూ.11 లక్షల రూపాయలు శాసనమండలి ప్రోట్రెం చైర్మన్ విభూపాల్ రెడ్డి విరాళంగా అందజేశారు. గత రెండు నెలల క్రితం స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వామి వారికి మొక్కుకున్నారు. మొక్కు చెల్లించేందుకు శనివారం ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చి స్వామి దర్శించుకుని రూ.11 లక్షల నగదును ఈవో భాస్కరరావుకు అందజేశారు. ఆయన వెంట శాసనమండలి మాజీ చీఫ్ సుధాకర్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, చైర్మన్ బంధువులు రాజేశ్వర్ రెడ్డి, తులసిరెడ్డి మల్లిక్ రెడ్డి, నర్సింహారెడ్డి, భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అవినాష్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమిల్లి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య కార్యక్రమాలు విస్తృతం చేయాలి

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

నల్గొండ జిల్లా బ్యూరో



ఓటరు చైతన్య కార్యక్రమాలు విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమాల కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల చైతన్యంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూసేలా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, రెవిన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవం







చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని గోడకొండ్ల వెంకటేశ్వర నగర్ (మాల్)లో శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ బ్రంహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు దేవరకొండ ఎమ్మెల్యే. బాలు నాయక్ బినిర్వహించారు. ఆ స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి వారి సహకారంతో దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, శ్రీదేవి, వారి కుటుంబ సభ్యులు, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సంజీవ రెడ్డి, జాల నరసింహా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ.నాగభూషణ్, అంగిరేకుల గోవర్ధన్, ఆలయ ధర్మకర్తలు, పురోహితులు, వేద బ్రాహ్మణులు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్, వైస్ ఎంపీపీ యాదయ్యా గౌడ్, వడ్త్య దేవేందర్, తిరందాసు. కృష్ణయ్య, జాను యాదవ్, గుండ్లపల్లి నరసింహరెడ్డి, కుక్కల .గోవర్ధన్ రెడ్డి, లోకసాని. శ్రీధర్ రెడ్డి, వేంకటేశ్వర రావు, కిన్నెర హరికృష్ణ, జటావత్ హరి, శేఖర్ గౌడ్, శ్రీశైలం, శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,,ఆర్య వైశ్య సంఘం నాయకులు, వ్యాపారస్తులు ,కిరాణా అసోసియేషన్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, పద్మశాలి సంఘం, విశ్వకర్మ సంఘం, సత్య సాయి బాబా భక్తులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి ఎస్సై భీమనమోని యాదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర ఉత్సవాల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకండ్ల మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో జాతర సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉత్సవాల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఊరే లక్ష్మణ్, ఘనంగా సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు తదితరులు ఉన్నారు. ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, గోవర్ధన్, భాస్కర్ ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం

## 5 లక్షల మెజారిటీతో రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయం

## వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు



కొండమల్లెపల్లి, మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లిలో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతంగా ముగిసిందని కొండమల్లెపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారని తెలిపారు. ఈ ఊపు చూస్తుంటే 5 లక్షల మెజారిటీతో రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక మెజారిటీ మా కొండమల్లెపల్లి మండలం నుండి ఇస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ సమావేశాన్ని ఘన విజయం చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదుములు తెలిపారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

## తలంబ్రాలు సమర్పించిన వారు శ్రీ కలియుగ హరిహర క్షేత్రం వింజమూరు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాల్ వెంకటేశ్వర స్వామి కొండపైన శనివారం జాతర సందర్భంగా వేద బ్రాహ్మణులు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము జాతర సందర్భంగా పెద్దతేరుకు ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది తేరు లాగారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయము కాలసర్ప దోష నివారణకు కాలసర్ప దోష హోమము వేద బ్రాహ్మణులు నిర్వహించారు. కొండపైన సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వరనగర్ ఉడిపి హోటల్ యజమాని మంజు దంపతులు, చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు,ఆకుల బాల నారాయణ హరిత, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి పూజ కార్యక్రమానికి ముత్యాల తలంబ్రాలు శ్రీ కలియుగ హరిహర క్షేత్రం వింజమూరు వారు సమర్పించారు. పూజా కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు, శ్రీనివాస్, ఆచార్యులు, పవన్ శర్మ, పాండియన్, మానాల శ్రీనివాస్ సరస్వతి ఉన్నారు. ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్ పాల్గొన్నారు.



# సర్వమానవ కళ్యాణం చూపేది యేసు బోధనలు



శాలిగౌరారం, మజర్‌న్యూస్ ః పాపంతో నిండిన ప్రపంచాన్ని పరిశుద్ధపరచడానికి యేసు తన రక్తాన్ని చిందించాడని, మానవులంతా ఒకరికి ఒకరు సాయం పడుతూ ఐకమత్యంగా ఉండాలనేది యేసు ప్రభు చూపిన మార్గమని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా శ్యాంసన్ అన్నారు. యునైటైడ్ పాస్టర్స్ ఫెలోషిప్ శాలిగౌరారం మండల శాఖ అధ్యర్వంలో వంగమర్తి గ్రామంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా శ్యాంసన్ మాట్లాడుతూ యేసుక్రీస్తు పాపులను రక్షించుటకై ఈ లోకంలోకి వచ్చాడని, సిలువ మీద తన రక్తమును చిందించి మేకులు కొట్టబడి, ముళ్ల కిరీటం ధరింప చేసి గోల్కోత కొండ మీద సిలువ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాల్మన్, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి శ్యాంబాబు, నవీన్, ముర ళి, జైపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ యాత్రను జయప్రదం చేయాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎండిన పంట పొలాలను పరిశీలించి ఆ రైతులను ఓదర్చడానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మాగానిగా చేసి రైతుల కండ్లల్లో ఆనందం చూసిన కేసీఆర్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్లు ఉన్నా వాడుకోవడం చేతగాక పంట పొలాలు ఎండుతుంటే రైతులకు భరోసా ఇవ్వడానికి యాత్ర చేపడుతున్నారని అన్నారు. భువనగిరి కేంద్రంలో జరుగు బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి మండల, మున్సిపాలిటీ, నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, జంగ శ్రీను, దాసరి తిరమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# బోరు రిపేరుతో నీటి ఎద్దడి సమస్య పరిష్కారం

## గ్రేడ్ వన్ కార్యదర్శి దుర్గా ప్రసాద్



నడిగూడేం,మేజర్‌న్యూస్:తాగు నీటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేస్తాం అని గ్రేడ్ వన్ కార్యదర్శి దుర్గా ప్రసాద్‌అన్నారు.మండల కేంద్రంలోని బోరు మరమత్తులకు గురి కావడంతో బోరు రిపేర్ చేయించి నట్లు గ్రేడ్ వన్ పంచాయితీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ తెలీపారు.బోరు రిపేరుతో నీటి ఎద్దడి సమస్య పరిష్కారం అయినట్లు తెలిపారు.సమస్య పై స్పందించి బోరు రిపేరు చేయించిన కార్యదర్శి దుర్గా ప్రసాద్ ను పలువురు అభినందించారు.

# మహాత్మా గాంధీ పూలె విగ్రహం ముసుగు తొలగించాలి

## పాలడుగు నాగార్జున



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నిబంధనావలి ప్రకారంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తారు. ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో గల జ్యోతిబాపూలేకు తెల్లటి గుడ్డలతో ముసుకు కప్పడం జరిగింది. గతంలో జరిగిన ఏ ఎన్నికలలో కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలకు ముసుగులు కప్పబడి లేవు. కానీ నేడు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి ముసుకు కప్పారు. కావున తమరు తగు పరిశీలన జరిపి ఎన్నికల నిబంధనావలికి లోబడి ఉన్న రాజకీయ నాయకులకు కప్పబడితే మాకు అభ్యంతరము లేదు. ఎలక్షన్ కమిషన్ నిబంధనలను గౌరవిస్తాము కానీ జిల్లాలో అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలే కప్పిన మసుగులు తొలగించుటకు, నల్లగొండ పట్టణ కేంద్రంలో గల జ్యోతిబాపూలే విగ్రహానికి కప్పిన ముసుగు తొలగించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

# నేడు తుంగతుర్తి మండలానికి రానున్న మాజీ సీఎం కెసిఆర్

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నేడు తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామ పరిధిలోని ఎండిపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే నిమిత్తం రానున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శనివారం కెసిఆర్ పర్యటన ఏర్పాటులను దగ్గరుండి పర్యవేక్షించిన అనంతరం విలేకరుల సమక్షంలో మాట్లాడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేము నీళ్లు ఇస్తాం మీరు పంటలు వేసుకోండి అని రైతులకు చెప్పి కాలేశ్వరం ద్వార వచ్చే నీళ్లను రానివ్వకుండా లక్షల ఎకరాలు ఎండిపోయేటందుకు కారకులై వారిని ఆదుకోవడం లేదని అన్నారు. అయినప్పటికీ రైతులు ఆ ధైర్య పడవద్దు అని ఆత్మస్థైర్యాన్ని కల్పించే నిమిత్తమే కెసిఆర్ వస్తున్నట్లు తెలిపినారు. కార్యక్ర మంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఏసీ ఏ రజాక్, శోభన్ నాయకులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి గ్రామంలో శనివారం నాడు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైధ్యాధికారి డాక్టర్ సిహెచ్ నాగేంద్ర, సిబ్బంది నజీర్, రజిత, శేఖర్, అజహర్, రైతులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 14 ఆవులకు, 125 గేదెలకు టీకాలు వేయడం జరిగింది.

# ప్రతి ఒక్కరు శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

## - రమావత్ రవీంద్రకుమార్

## బిఆర్ఎస్ నల్లగొండ పార్టీ జిల్లా అధ్యక్షులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామంలో కొండ పైన ఉన్న శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ పాలన ఆలయాలకు మహర్దశ వచ్చింది అని ఆయన అన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం కేసీఆర్ విశేష కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసిఆర్ పాలనలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు మాజీ. సీఎం కేసీఆర్ కృషితో ఎంతో అభివృద్ధి చెందయని తెలిపారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ పున:నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ వూరె లక్ష్మణ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు. శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి. రవి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల విజయ్, కాశగోని వెంకటయ్య, కాశగోని యాదయ్య, బాదేపల్లి పులిరాజు, బాదేపల్లి నిరంజన్, కుంభం శ్రీశైలం గౌడ్, మల్లోజు గోపి, ఆరెకంటి రాధాకృష్ణ, రమావత్ బిచ్యనాయక్, వాంకుడావత్ చందర్‌నాయక్, మామిడి పరమేష్ గౌడ్, కోడిదూటి లక్ష్మణ్, ఎర్పుల జంగయ్య, సిమర్ల శ్రీను యాదవ్, జిట్టా జగదీష్, గడ్డం శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న రమావత్ రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన ఏకుల రాములు మనుమడి పుట్టిన రోజు వేడుకలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు దండేటికార్ విజయ్ ప్రసాద్, కుంభం శ్రీశైలం గౌడ్, నాదిరి శ్రీశైలం, నాదిరి రమేష్, ఆరెకంటి రాధాకృష్ణ, రమావత్ బిచ్య నాయక్, వాంకుడావత్ చందర్ నాయక్, మామిడి పరమేష్, ఎర్పుల జంగయ్య, సిమర్ల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనేజేషన్ దేవరకొండ ఆధ్వర్యంలో

# చలివేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ మేజర్ న్యూస్ః పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనేజేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కార్యక్రమంలో పాల్గొని మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనేజేషన్ వారికి ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, నల్గొండ టిపిసిసి కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, దేవరకొండ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, యూత్ జనరల్ సెక్రటరీ శుభాష్ తదిత రులు పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక



తిరుమలగిరి మేజర్ న్యూస్ః ఎండిన పంటలను సందర్శించి రైతులలో ఆత్మ స్థైర్యం నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం రోజున ఉదయం 9ః00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ, మండల కేంద్రంలో రహదారిలో ర్యాలీ ఉంటుందని సంకెపెల్లి రఘునందన్ రెడ్డి తిరుమలగిరి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రకటన విడుదల చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని రైతులకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు రాక, నాణ్యమైన కరెంట్ అందక ఎండిపోయిన పంట పొలాలు పరిశీలన కోసం తెలంగాణ జాతిపిత, కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లి–తుంగతుర్తి రహదారి పక్కన వెలుగుపల్లి గ్రామ శివారులోని ఎండిన పంటలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకుంటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పిటిసి తిరుమలగిరి మున్సిపాలిటీ నాయకులు, తిరుమలగిరి బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, బీఆర్ఎస్వీ మండల యువకులు, మహిళలు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పాలె అన్నారం ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్‌గా కొండా సైదులు



చిలుకూర్ మేజర్ న్యూస్ః పాలన్నారం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా మరలా కొండ సైదులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అవినీతి జరిగినట్లుగా పలువురు జిల్లా సహకార సంఘం అధికారికి ఫిర్యాదు చేయడంలో విచారణ చేసి సంఘం చైర్మన్ తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం సంఘంలో అత్యవసర సమావేశం నిర్వహించి సంఘం తాత్కాలిక చైర్మన్‌గా నారాయణపురం గ్రామంకు చెందిన డైరెక్టర్ మట్టయ్యను నియమించారు. తొలగించిన సంఘం చైర్మన్ కొండా సైదలు హైదరాబాద్ కో–ఆపరేటివ్ ట్రిబునల్ కోర్టును ఆశ్ర యించారు. దీంతో ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. దీంతో జిల్లా సహకార సంఘం అధికారి ఆదేశాల మేరకు సీఈవో కాకి బాబు మరలా సంగం చైర్మన్‌గా సైదులుకు తిరిగి బాధ్యతలు అప్పగించారు. తిరిగి చైర్మన్‌గా నియామకమైన కొండా సైదులుని సంఘంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ ఖర్చులకు తోటి స్నేహితులు ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గూడపూర్ గ్రామానికి చెందిన సింగ పంగ కాశయ్య గత కొద్ది రోజుల క్రితం మరణించారు. ఆయన కూతురు సహస్ర 1996- 97 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసినది. తనతో చదువుకున్న స్నేహితులు సహస్ర వివాహం చేసు కుంటున్న విషయం తెలుసుకొని శనివారం స్నేహితులంతా కలిసి వివాహ ఖర్చులకు రూ.40,000 ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో శ్రీకాంత్, వెంకటేష్, రామలింగస్వామి, ఉమేష్, భూమయ్య, సురేష్, శంకర్, రమేష్, వెంకటగిరి, కృపానంద్ ఉన్నారు.

# ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలి అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య కోరారు. శనివారం మండలంలోని ఎల్లగూడెం, చోల్లేడు గ్రామాలలో బూత్ కమిటీల సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు ఎన్నికైన వారికి నియామక ప్రత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు కష్టపడి పని చేయాలన్నారు. బూత్ కమిటీ అధ్యక్షులుగా ఈదలకంటి మారయ్య, కొక శ్రీకాంత్, వైనం విజయ్ మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, నియెజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య బొబ్బిలి, సీనియర్ నాయకులు కర్నాటి శేఖర్, మొగుదాల లింగస్వామి, మండల నాయకులు పందుల యాదయ్య, దోటి కుమార్, సత్యనారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు ఎంపీపీ రాజీనామా



చండూర్ మేజర్ న్యూస్ః చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి రాజీనామా చేస్తూ ఆ లేఖను నల్లగొండ జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4 సంవత్సరాల 9 నెలల పదవి కాలంలో నాకు సహకరించిన అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు, మీడియా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

## ఏఈ సైదా



చిలుకూర్, మేజర్‌న్యూస్ : విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని చిలుకూరు ఏఈ సైదా కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలుకూర్ సబ్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల పనుల్లో భాగంగా మండల కేంద్రంలో, పరిసర ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు అంతరాయ ఏర్పడుతుందని తెలిపారు. మరమ్మత్తుల కారణంగా సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా 31న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఉద్యమమే జీవితంగా జీవించిన రామచంద్రయ్య



గరిడేపల్లి మేజర్ న్యూస్ః శనివారం రోజు కీతవారిగూడెంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ చింతకాలయ రామచంద్రయ్య మరణించారు. ఈ ప్రాంత ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. రామచంద్రయ్య సాయుధ తెలంగాణ పోరాటంలో మేదరమట్ల సీతారామయ్య ఎర్రబోలు లచ్చిరెడ్డి, దొడ్డ నరసయ్యతో అనేక ఉద్యమాల్లో పోలీసు ఒత్తిడిలను ఎదుర్కొని ఉద్యమమే జీవితంగా జీవించిన వ్యక్తి రామచంద్రయ్య అని యాకోబు అన్నారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జట్టుకొండ వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి శ్రీనివాస్, బొమ్మకంటి వెంకయ్య, బంగారు శ్రీను, రాఘవులు, సుందరి సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

# పాదచారులకు అల్పాహారం అందజేత




కోదాడ, మేజర్ న్యూస్ : వాసవీ వనితా క్లబ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాలక్ష్మి శారీస్ నిర్వాహకులు తమ కుటుంబ పెద్ద చీదెళ్ళ గురవయ్య 5వ వర్ధంతి సందర్భంగా పాదచారులకు అల్పాహారం అందజేశారు. చీదెళ్ల గురవయ్య కుటుంబీకులు చీదెళ్ల హనుమంతరావు, భవాని, చీదెళ్ల కోటేశ్వరరావు, కవిత, జవ్వాజి వెంకట లక్ష్మి, వెంకట రామారావు, దుర్గారావు, సాయి ప్రవీణ్, ఈశ్వర్ ప్రసాద్, గాయత్రి, వంగవేటి అమృత, అద్వైత్, క్లబ్ భాధ్యులు తొడుపునూరి మంజుల, బండారు శ్రీనివాసరావు, లక్ష్మీనర్సయ్య, ఎంఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు, హైమావతి, శ్రీలత, రమేష్, భాస్కర్ రావు, సైదాబాబు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నల్గొండ జిల్లా బ్యూరో






ఎన్నికల విధుల నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వివిధ అనుమతులు జాప్యం లేకుండా నిర్దేశించిన సమయంలో ఇవ్వాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. 1950 టోల్‌ఫ్రీ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా నుండి కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డిఆర్వో రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అందరూ ఏఆర్వోలు, ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# మంచినీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి




మోత్కూర్ మేజర్ న్యూస్ః ఎండలు తీవ్రం అవుతున్నందున గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో త్రాగునీటి సమస్య నెలకొందని, బావులలో, బోర్లలో భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. వేసవి తీవ్రరూపం దాల్చకముందే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్, ఎన్నమ్ వెంకట్ రెడ్డి, కొంపల్లి గంగయ్య పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి యువత కృషి చేయాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి యువత సైనికుల వలే పని చేసి సత్తచాటాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కాసుల శ్రీకాంత్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా ఇటుకపల్లి నరేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా గాదె లింగా రెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రతీ కార్యకర్త సమన్వయంతో పని చేసి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి,కడెం పాండురంగం,నాయకులు శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే లక్ష్యం

## భువనగిరి సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను

బీబీనగర్,మేజర్,న్యూస్ ః పేదల సంక్షేమం,అభ్యున్నతే తన లక్ష్యమని వారి కోసం పోరాటం చేస్తానని భువనగిరి సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి సిపిఎం పోటీ చేస్తున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మూసి కాలుష్యం నివారణకై మూసి ఆయకట్టు రైతులకు గోదావరి జలాలను త్రాగు నీరు సాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బస్వాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు పునరావసం కల్పించి,నష్టపోయిన అన్నింటికి మూడు వంతుల పరిహారాన్ని చెల్లించాలని అన్నారు.అదేవిధంగా ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యం ఎప్పుడు అందుతుందని ప్రశ్నించారు.ఎయిమ్స్‌లో వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే యాదాద్రిభువనగిరి జిల్లాతో పాటు మరో 5జిల్లాల ప్రజలు వైద్య సేవలు పొందుతారని అన్నారు.రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న ఓపి కౌంటర్లు మాత్రం నామమాత్రంగా ఉన్నాయన్నారు.రోజుకు 1500 మందికి పైగా రోగులు వస్తుంటారని కేవలం 6 కౌంటర్లు మాత్రమే ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎయిమ్స్‌లో అవుట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ పేరున జరుగుతున్న ఉద్యోగ భర్తీపై విచారణ జరిపించాలని అన్నారు.జిల్లాలో ఎయిమ్స్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, బండారి శ్రీరాములు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః స్త్రీ శిశు సంక్షేమ స్థాయి జిల్లా చైర్మన్,స్థానిక జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆమె నివాసంలో శనివారం ప్రజాప్రతి నిధులు, పింగల్ అన్న సేవాదల్ సభ్యులు,కార్యకర్తలు,నాయకులు,ఆమె అభిమానులు ఘనంగా నిర్వహించారు.గోళి ప్రణీతపింగల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మన్నె బాల్‌రాజ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి,ఎలుగల నరేందర్, నాయకులు పొట్ట నవీన్ కుమార్,గూడూరు మైపాల్ రెడ్డి,శివకుమార్ పాల్గొన్నారు.

# కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు







కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : 17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి హాజరయ్యారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వంగవీటి రామారావు, పాండురంగారావు, కౌన్సిలర్ గందం యాదగిరి, దావల్, డేగ శ్రీధర్, రజనికాంత్, నాయకులు పాల్గొన్నారు.



# నరేంద్ర నాయుడికి నివాళ్లు





మోత్కూర్ మేజర్ న్యూస్ః రాష్ట్ర బిజెపి నాయకురాలు దేవినేని నిర్మల భర్త విశ్రాంత తహశీల్దార్ దేవినేని నరేందర్ నాయుడి పార్థీవదేశాన్ని శనివారం జిల్లా బిజెపి నేతలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి, రవీందర్, బొట్టు అబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ కురాకుల వెంకన్న, మోత్కూర్, అడ్డగూడూరు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు పోచం సోమయ్య, సత్యం, జిల్లా నాయకులు కొణతం నాగార్జునరెడ్డి, గౌరు శ్రీనివాస్, నాయకులు బయ్యని రాజు, అంబోజు రామ్మూర్తి సజ్జనం మనోహర్, టంగుటూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఈస్టర్ పండుగ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమ నిర్వహించారు. ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వి ఏసయ్య, జి ఆర్ అబ్రహమం, కుక్కల జోసఫ్, సుందర్ రావు, పంది తిరుపతయ్య, బానోతు జగ్గు నాయక్, శ్రావణ్ కుమార్, రాజారావు, ఏసయ్య, రూపస్ నాయక్, హరి గోన్స్ పాల్గొన్నారు.

**నల్గొండ అర్బన్ ః** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా ప్రతి సంవత్సరం




ఆరాధన టివి వారు భారతదేశమంతట, 40 దేశాలలో నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీలో చక్కని పాటలు, దేవుని వాక్యాలు ప్రసంగిస్తూ ఎన్జీ కాలేజి నుండి ప్రారంభమై ఎన్టీర్ బొమ్మ, ఉడిపి హోటల్, రవీంద్రనగర్, శివాజీ నగర్, రామగిరి, పుల్లారెడ్డి స్వీట్స్ మీదుగా ఎన్జీ కాలేజికి చేరింది. ఈ ర్యాలీలో 3000లకు పైగా విశ్వాసంలు, పాస్టర్లు, నల్లగొండ పట్టణం, నియోజకవర్గ వివిధ గ్రామాల నుండి పాల్గొన్నారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ అడ్వైజర్ దాసరి ప్రశాంత్ కుమార్, ప్రీతి ప్రశాంత్ కుమార్, అధ్యక్షులు కత్తి డేవిడ్ రాజు, సెక్రటరీ సైమన్ కోశాధికారి రవి కుమార్, ఉపాధ్యక్షులు ఎస్కె జాన్‌బాబు, గిడియోన్, తిమోతి, సెక్రటరీ రాజ్‌కుమార్, సిఎస్ఐ సెక్రటరీ సంపూర్ణ దేవి, కమిటీ జూనియర్ సెక్రటరీ యేసుదాస్, పేర్ల శాంసన్, శామ్యుల్ జేమ్స్, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న అందరికి అల్పాహారం అందించారు.

సూర్య



# పదవీ విరమణ పొందిన ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



జిల్లా పోలీసు కార్యలయంలోని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సైగా పనిచేస్తున్న ఎండి జహంగీర్, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎన్ గోర్యా నాయక్ కి నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి పోలీస్ శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవమైన పోలీస్ శాఖలో చేరి 41 సంవత్సరాలుగా సేవలందిస్తూ పదవి విరమణ పొందడం చాలా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎఏ శ్రీనివాస్, ఏఆర్‌డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సూరప్పనాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్ర ప్రాంగణం నందు నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు కేంద్రంలో కూడా ప్రభుత్వం తెచ్చుకొని సోనియమ్మ, రాహుల్ గాంధీ రుణం తీర్చుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని కార్యకర్తలకు సూచించారు. బిజెపి-బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంతో కష్టపడి పని చేసిన విధంగా ఇప్పుడు కూడా అదే పద్దతిలో పనిచేసి నల్గొండ పార్లమెంట్ స్థానాన్ని రాహుల్ గాంధీకి బహుమతిగా ఇద్దాం.. నల్గొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అందరూ కూడా కలిసికట్టుగా పనిచేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బలపరిచిన కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# ఎంపీపీ మెండు పై నెగ్గిన అవిశ్వాస తీర్మాణం

## అవిశ్వాస తీర్మాణంలో పదవి కోల్పోయిన తొలి వ్యక్తిగా మెండు మోహన్ రెడ్డి

## నూతన ఎంపీపీగా గండికోటకే మెజార్టీ సభ్యుల గ్రీన్ సిగ్నల్





మర్రిగూడ మేజర్ న్యూస్ః మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై మెజారిటీ ఎంపీటీసీలు తిరుగండ్లపల్లి ఎంపిటిసి సభ్యుడు గండికోట రాజమణి హరికృష్ణ ఆధ్వర్యంలో గత సంవత్సరం జులై నెల లో అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టి కాపీనీ దేవరకొండ ఆర్డీవోకు ఇచ్చిన విషయం పాఠకులకు విధితమే, హైకోర్టు ఆదేశాను సారం చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మర్రిగూడ మండల ప్రజా పరిషత్తు కార్యలయం సమావేశ మందిరంలో మండలంలో 11 మంది ఉండగా అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించడానికి 2/3 అంటే సభ్యులు హాజరైతే సమావేశాన్ని నిర్వహించవచ్చు 8 మంది సభ్యులు హాజరైనందును ఓటింగ్‌ను ఆర్డీవో నిర్వహించారు. 8 మంది అనుకూలంగా ఓటు వేశారు. దీంతో మెండు మోహన్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ఆర్డీవో తెలిపారు. అవిశ్వాస తీర్మాణంలో వారిలో మర్రిగూడ ఎంపిటిసి కట్కూరి కట్కూరి వెంకటేష్ గౌడ్, రాంరెడ్డిపల్లి ఎంపిటిసి ఎన్నమనేని శోభ, లెంకలపల్లి సరంపేట ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, భీమనపల్లి కమ్మగూడ ఎంపిటిసి చిలువేరు విష్ణు, అంతంపేట ఎంపిటిసి ఒంతిలాల్, కె.వి పెల్లి వెంకేపల్లి ఎంపిటీసీ సభ్యుడు తుమ్మ వరప్రసాద్, తిరుగండ్లపల్లి తమ్మడపల్లి ఎంపిటిసి గండకోట రాజమణి హరికృష్ణ శివన్నగూడ ఎంపిటిసి దాసరి మమత, 8 మంది అవిశ్వాసంలో పాల్గొన్నారు. అవిశ్వాసానికి హాజరుకాని సభ్యులు యరగండ్లపల్లి ఎంపిటిసి దంటు జ్యోతి, వట్టిపల్లి ఎంపిటిసి మోహన్ రెడ్డి, నామపురం ఎంపిటిసి ఉరిపక్క సరిత, నగేష్, కాగా 1987 నుంచి ఇప్పటి వరకు 7 గురు ఎంపిపిలు పదవి నిర్వహించగా ఏ ఒక్కరూ అవిశ్వాస తీర్మాణాన్ని ఎదుర్కోలేదు. అవిశ్వాస తీర్మాణంలో పదవి కోల్పో యిన తొలి వారిగా ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి నిలవడం విశేషం. నూతన ఎంపిపిగా గండికోట రాజమణి హరికృష్ణకి మెజార్టీ ఎంపిటిసి సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు చర్చలు జోరుగా సాగుతున్నాయి. నూతన ఎంపిపి ఎన్నికకు సంబంధించి పూర్తి వివరాలు జడ్పీ చైర్‌పర్సన్ అందించినట్లు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు.

# అబద్దాలు ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది : సైదిరెడ్డి

## మంత్రి వెంకట రెడ్డి ఎక్కువ మాట్లాడకు

## కాసం వెంకటేశ్వర్లు

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్టములో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు ప్రచారాలు చేసి అధికారం లోకి వచ్చారని నల్గొండ బీజేపీ ఎంపి అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్ సమావేశం అనంతరం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం 400సీట్లు వస్తుంది దానిలో నల్గొండ యమ్.పి స్థానం ఉంటుంది అని సైదిరెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతు రాష్ట్రలో కష్టం మాది అధికారం కాంగ్రెస్ పార్టీ




అధికారం అనుభవం విస్తుంది నల్గొండలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుంది అని అయినా అన్నారు బీజేపీ రాష్ట్ర నాయకులు కసం వెంకటేష్మాట్లాడిటూ జిల్లాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎక్కువగా మాట్లాడవద్దని అయినా చరిత్ర అందరికి తెలుసు అని రాష్ట్రములో బీజేపీ పార్టీ తలచుకుంటే కాంగ్రెస్‌లో ఉన్న ఎమ్మెల్యేలు అందరు వస్తారు అని అయినా అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగం, వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్ విరెల్లి చంద్రశేఖర్, పొతేపాక సాంబాయ్య మీడియా కన్వీనర్ గడ్డం మహేష్, నాయకులు పాల్గొన్నారు.

# స్వామివారి నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 52,76,501.

# ప్రభుత్వ వైద్య సూపరింటెండెంట్ రాములు నాయక్‌కు వినతి




దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ ఏరియా ఆసుపత్రి కార్మికులు గత నాలుగు నెలల పెండిగ్ జీతాలు ఇవ్వాలని శనివారం సూపరింటెండెంట్ రాములు నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. పెండింగ్ జీతాలు విడుదల చేయకపోతే ఏప్రిల్ ఒకటి నుండి సమ్మెలోకి వెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, మండల కార్యదర్శి అలముని మల్లయ్య కార్మికులు పాల్గొన్నారు.